ఆదిలాబాద్ : యాదవ సంఘ భవనంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

..పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా..

- కనుల పండువగా కృష్ణాష్టమి వేడుకలు
- ఉత్సాహంగా ఉట్టి కొట్టిన యువకులు, చిన్నారులు

కృష్ణాష్టమి, ఉట్ల వేడుకలను ఆదిలాబాద్, నిర్మల్ జిలాల్లో వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్ని కిట్టయ్యలు, గోపికల అల్లరి చేష్టలతో, ఉట్ల పండుగతో ఊరూరా సందడి నెలకొంది. ఉదయం వేళల్లో ఆలయాల్లో భజనలు సంకీర్తనలతో మారుమోగాయి. ఆయా కాలనీల్లో యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉట్ల వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా గోపూజలు చేశారు.

కుంటాల : కృష్ణ, గోపిక వేషధారణలో విద్యార్థులు

ఇస్కాన్ ఆలయంలో రాధశ్రీకృష్ణ మూర్తులను ఊయలలో ఉంచి పూజిస్తున్న భక్తులు

ఎదులాపురం/నిర్మల్అర్బన్/బోథ్/ సారంగాపూర్/ఇచ్చోడ/భీంపూర్/భైంసా/కుంటాల/కడెం/దస్తురాబాద్/ముథోల్/తాంసి/జైనథ్/బాసర/నార్నూర్/తలమడుగు/నేరడిగొండ/గుడిహత్నూర్, ఆగస్టు 26 : ఆదిలాబాద్ పట్టణంలోని యాదవ్ సం ఘం భవనం కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. మొదట శ్రీకృష్ణ చిత్ర పటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆదిలాబాద్‌లో ఇస్కాన్ టెంపుల్లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరయ్యారు.

- నిర్మల్ పట్టణంలో మురళీ కృష్ణ ఆలయ సభ్యులు పట్టణంలో పల్లకి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు.
- భైంసా పట్టణంలోని వేదం తపోవన్, గుజిరిగల్లి శిశు మందిర్ పాఠశాల, కిసాన్ గల్లి శిశు మందిర్ పాఠశాల, సుభద్ర వాటికి శిశు మందిర్ పాఠశాలలో శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో విద్యార్థుల శోభాయాత్ర నిర్వహించారు. హిందూ వాహిని ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ కబడ్డీ పోటీలను ప్రారంభించారు.
- బోథ్ మండలకేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక, కోలాటం కార్యక్రమాలతో ఉట్టి కొట్టే కార్యక్రమంతో అందరిని అలరించారు.
- సారంగాపూర్ మండల కేంద్రంలోని వింధ్యా, జామ్ బాలికల గురుకుల విద్యాలయాల్లో విద్యార్థిని, విద్యార్థులు కృష్ణ, గోపికల వేషధారణలతో నృత్యాలు చేశారు.
- ఇచ్చోడ మండలకేంద్రంలోని సన్‌షైన్ పాఠశాలలో చిన్నారులు గోపికల, రాధ కృష్ణుని వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు.
- భీంపూర్ మండలంలోని కరంజి(టి), గోముత్రి,గుబిడి గ్రామాల్లో రామాలయం, వేంకటేశ్వరాలయాలలో పూజలు చేశారు.
- కడెం మండలకేంద్రంతో పాటు, మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో వేడుకలు జరుపుకున్నారు.
- దస్తురాబాద్ మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో ఉట్టి కోట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.
- కుంటాలలోని శాంతి నికేతన్ విద్యానిలయం, సృజన విద్యానిలయాల్లో వేర్వేరుగా కృష్ణాష్టమిని జరుపుకున్నారు.
- ముథోల్ మండలంలోని పలు గ్రామాలలో హిందువాహిని ఆధ్వర్యంలో పశుపతినాథ్ శివాలయంలో కృష్ణాష్టమిని పురస్కరించుకొని గోపూజను నిర్వహించారు.
- తాంసి మండలంలో పొన్నారి శ్రీ మురళీ కృష్ణ ఆలయం ఆధ్వర్యంలో పురవీధుల గుండా నగర సంకీర్తన చేశారు.
- బాసరలోని బ్రహ్మకుమారీస్ కేంద్రంలో రాజయోగిని, మహాతపస్విని బ్రహ్మకుమారి జయ దీదీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వమించారు.

భైంసా : వేదం తపోవన్ పాఠశాలలో కృష్ణుడి వేషధారణలో విద్యార్థులు

కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థితో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

రైతుల పక్షాన పోరాటం చేస్తాం

మాట్లాడుతున్న రైతు సమన్వయ అధ్యక్షుడు లింగారెడ్డి

ఎదులాపురం, ఆగస్టు 26 : రైతుల పక్షాన పోరాడుతామని, రుణమాఫీతోపాటు రైతు భరోసా అందించేంత వరకు మరిన్ని ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని మాజీ రైతు సమన్వయ అధ్యక్షుడు లింగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు జోగు రామన్నపై విమర్శలు చేస్తే సహించేది లేదని సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. జోగు రామన్న చేసిన అభివృద్ధిపై మాట్లాడిన కొంత మంది నాయకులు ఎవరి లాభం కోసం కాంగ్రెస్ పార్టీ చేరారో వారిని ఏమంటారని ప్రశ్నించారు. లింగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కేవలం ఇప్పటి వరకు 30 శాతం మాత్రమే రుణమాఫీ చేసిందని, వానాకాలం పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు రైతు భరోసా రైతులకు అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరించిందని అన్నారు. రైతులకు అండగా నిలవాల్సింది పోయి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను చెంచాలు అనే మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. జైనథ్ మండలంలోని పీఏసీఎస్ బ్యాంకులో 1700 మంది రైతులకు రుణమాఫీ కాలేదని వీటిపై కాంగ్రెస్ నాయకులు దృష్టి సారిస్తే బాగుంటుందని తెలిపారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు మాజీ మంత్రి జోగు రామన్న అధ్యక్షతన మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టి రైతులకు మద్దతుగా ఉంటామని ప్రకటించారు. సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్‌లు మెట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ నారాయణ, మాజీ ఎంపీపీలు మార్శెట్టి గోవర్ధన్, గంద్రత్ రమేష్, బట్టు సతీష్, దయానంద్ పాల్గొన్నారు.

లోక కల్యాణం కోసమే పాదయాత్ర

నిర్మల్ అర్బన్, ఆగస్టు 26 : లోక కల్యాణం కోసమే కదిలి పాపహరేశ్వర ఆలయానికి ప్రతీ ఏటా పాదయాత్రను నిర్వహి స్తున్నామని సాయి దీక్షా సేవా సమితి అధ్యక్షుడు లక్కాడి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని నిర్మల్ నుంచి కదిలి ఆలయం వరకు భక్తులతో మహా పాదయాత్రను ప్రారంభించారు.

పార్టీని మరింత బలోపేతం చెద్దాం

దిలావర్‌పూర్ ఆగస్టు 26 : బీజేపీ పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేద్దామని అందుకు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని సిర్గాపూర్ రుక్మారెడ్డి గార్డెన్‌లో జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యనా రాయణగౌడ్.అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంచెందర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

బంద్‌కు లంబాడీల మద్దతు అవసరం లేదు

ఉట్నూర్, ఆగస్టు 26 : సమస్యల పరిష్కారం కోసం ఆదివాసీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బంద్‌కు లంబాడీల మద్దతు అవసరంలేదని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కబాపురావు, మాజీ అధ్యక్షుడు ఆత్రం తిరుపతిలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల వలనే తాము ఉద్యోగ, ఉపాధి కోల్పోయి అన్ని రకాలుగా నష్టపోయామన్నారు. ఇప్పటికే 29 శాఖలలో పూర్తిగా ఉద్యోగాలు వారే అనుభవిస్తున్నారన్నారు. కావున మా ఉద్యమాలకు వారి మద్దతు అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో మండల నాయకులు హరిప్రసాద్, త్రిమూర్తి, జంగుదేవ్, తుకారాం, కిషన్, మోతీరాం, బాపురావు, జనార్ధన్‌లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

లోకేశ్వరం, ఆగస్టు 26 : లోకేశ్వరం మండలం దుర్గానగర్ తండాకు చెందిన లక్ష్మీ నాలుగు నెలల క్రితం పాముకాటుతో మరణించింది. తల్లి చనిపోవడంతో ఆమె పిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న మా అమ్మనాన్న పౌండేషన్ చైర్మన్ ఎం. ఆంజనేయులు దాతల సహాయంతో అనాథ పిల్లలకు ఐదు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. డా. దేవేంధర్ రెడ్డి రూ. 10,000, ఎంఏ కలీం రూ. 3000 పిల్లలకు బట్టల కోసం అందజేశారు. లోకేశ్వరంకు చెందిన పులి సవిత రమేశ్ రూ.1000, పీఏసీఎస్ చిన్నయ్య రూ.1000, యోగేష్ స్వామి రూ. 500 , గంగాధర్ (నిజామాబాద్) రూ. 500, ఉల్లాస్ (ఆదిలాబాద్) రూ. 500 లు పంపారని తెలిపారు.

నిందితుడి బైండోవర్

కుంటాల, ఆగస్టు 26 : మండలంలోని అంబకంటి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి (35) తన అన్నదమ్ముల గొడవ విషయంలో సోమవారం పోలీస్‌స్టేషన్‌కు మద్యం తాగి వచ్చి అమర్యాదగా సిబ్బందితో మాట్లాడినందుకు నిందితుడిని బైండోవర్ చేయడం జరిగిందని ఎస్‌ఐ భాస్కరాచారి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, ప్రభుత్వ కార్యాలయాల్లో న్యూసెన్స్ సృష్టిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

నేడు ఆర్ఎంపీలకు అవగాహన సదస్సు

ఎదులాపురం, ఆగస్టు 26 : ఆదిలాబాద్ జిల్లాలోని ఆర్ఎంపీ, పీఎంపీలకు డీఎం హెచ్‌వో కాన్ఫరెన్స్ హాల్‌లో అవగాహన సద స్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆర్ఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామోజీ వీరాచారి ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

బీడీ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోండి

భైంసా, ఆగస్టు, 26 : ఈ నెల 31 లోపు బీడీ స్కాలర్‌షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని గాంధీ బాలా సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జాదవ్ పుండలిక్ రావు పాటిల్ తెలిపారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి విద్యార్థులందరూ అర్హులని ఆయన తెలిపారు. వివరాలకు సెల్ నెం. 9441333315 సంప్రదించాలని తెలిపారు.

వనమహోత్సవం

ఎదులాపురం, ఆగస్టు 26 : కేంద్రంలోని రాజీవ్ స్వగృహ లేఅవుట్లో న్యూ అగ్రజ టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సోమవారం స్వగృహ లబ్ధిదారులు పరిసరాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సామాజిక బాధ్యతను చాటారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్వులు విజయ్ కుమార్, జలంధర్ రెడ్డి ఉన్నారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

బోథ్, ఆగస్టు 26 : బోథ్‌లో సాయిబాబా ఆలయ 17వ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదట ఆలయంలోని బాబా విగ్రహానికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తి విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఉంచి పలు వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు సహ పంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

నిర్మల్ అర్బన్, ఆగస్టు 26 : నిర్మల్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన పోటీ పరీక్షల అవగాహన సదస్సుకు పోటీ పరీక్షల విశ్లేషకులు ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగార్ధులతో మాట్లాడారు. ప్రామాణి కమైన పుస్తకాలను ఎంపిక చేసుకుని చదవడం ఎంత ముఖ్యమో ప్రాక్టీస్ చేయడం కూడా అంత ముఖ్యమని అన్నారు. ఈసదస్సు కు 250 మంది స్టడీ మెటీరియల్ అదించారు. కార్య క్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కట్కం మురళి, రవి కుమార్, మధు, జాదవ్ బలరాం, రమణా గౌడ్ తదితరులున్నారు.

భైంసాలో..

భైంసా, ఆగస్టు 26: పట్టణంలోని నర్సింహ నగర్‌లోని డాక్టర్స్ అసోసియేషన్ భవనంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రసన్న హరికృష్ణ తెలిపారు. సదస్సుకు హాజరైన అభ్యర్థులకు విన్నర్స్ ఆన్‌లైన్ వారు గ్రూపు 2, 3, టెట్, డీఎస్సీ, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు అవసరమైన కోర్సులను ఉచి తంగా అందిస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డెంగ్యూపై అవగాహన

జైనథ్, ఆగస్టు 26 : మండలంలోని లక్ష్మీపూర్‌లో సోమవారం డెంగ్యూ వ్యాధిపై ఎంపీడీవో రవీంద్రనాథ్ అవగాహన కల్పించారు. వర్షాకాలంలో ప్రబలే అంటు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మురికి కాల్వ ల్లో మురికి గుంతల్లో నీరు నిల్వకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ముజిబ్, రవీందర్, ఏఎన్ఎం సంగీత, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కుంటాలలో జాతర

కుంటాల, ఆగస్టు, 26 : మండల కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నేడు కాగడ హారతి, శ్రీకృష్ణ మూర్తి పల్లకి సేవ, ఉట్టి కొట్టడం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని సప్తమి ఉత్సవ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

లోకేశ్వరం, ఆగస్టు, 26 : మండలంలోని రాజురా మాజీ సర్పంచ్ బాపురావు, వట్టోలి మాజీ సర్పంచ్ తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరుమని దిగంబర్, ఎస్టీసెల్ అధ్యక్షులు భోజన్న, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ ఉన్నారు.

వ్యాధుల నివారణకు చర్యలు

ఖానాపూర్, ఆగస్టు 26 : వానాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ఖానాపూర్ మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో దోమల మందు పిచికారీ చేస్తున్నారు. సోమవారం పట్టణంలోని ఒకటి, ఐదో వార్డుల్లో ప్రజలు నివసించే కాలనీల్లోని పరిసరాలు, డ్రైనేజీ, ఖాళీ ప్రదేశాల్లో మున్సిపల్ సిబ్బంది దోమల మందు పిచికారీ చేశారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

కదిలికి భక్తుల పాదయాత్ర

దిలావర్‌పూర్, ఆగస్టు 26 : నిర్మల్ పట్టణంలోని గండ్డి రామన్న ఆలయం నుంచి లక్కిడి జగన్ మోహన్‌రెడ్డి అధ్వర్యంలో మండలంలోని కదిలి పాపహరేశ్వర ఆలయం వరకు శ్రావణ సోమవారం పురస్కరించుకోని భక్తజనంతో కలిసి పాద యాత్ర నిర్వహించారు.

పరిశుభ్రత పాటించాలి

తాంసి, ఆగస్టు 26 : విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ తులసిరాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ నగేష్, ఆశా కార్యకర్తలు పద్మ, ప్రభావతి, లక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

ఎదులాపురం, ఆగస్టు 26 : జన విజ్ఞాన వేదిక మహాసభలో జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించడం , రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎస్ వీరన్న, సామరామ్ రెడ్డి, కె.ప్రకాష్ అధ్యక్షుడిగా డి. ఉమాకాంత్, ప్రధాన కార్యదర్శిగా పెంటపర్తి ఉషన్న, కోశాధికారిగా నిమ్మల లింగారెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడిగా డి భారతి, పి సంజీవరెడ్డి , ఆరే శ్రీనివాస్, యు గంగన్న, నర్సింగ్ రావు , నాలపట్ల శ్రీనివాస్ గౌడ్, కె సురేశ్, కార్యదర్శులుగా ఏ జవిందర్, ఆర్ విట్టల్, ఈ శ్రీనివాస్, కె సాంబయ్య, ఎల్ నారాయణ, వై సంతోష్, రమణాచారి, సబ్ కమిటీ కన్వీనర్లుగా విద్య జి నారాయణరెడ్డి, భూమన్న, శాస్త్ర ప్రచారకార్యదర్శిగా వి నాగరాజులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నూతల రవీందర్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్ అర్బన్, ఆగస్టు 26 : నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్ పేట్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఏరియా, మోచి గల్లీ, బుధవార్‌పేట్, గాందీ చౌక్, కబూతర్ కమాన్, బంగల్‌పేట్, నాయుడి వాడ, బోయ వాడ, రాంరావ్ బాగ్, సాయిబాబా దేవాలయం, విశ్వనాథ్ పేట్, గాజుల్‌పేట్, డాక్టర్స్ లేన్ ప్రాంతాలలో సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు.

డీవైఎస్‌వోకు సన్మానం

నిర్మల్ అర్బన్, ఆగస్టు 26 : నిర్మల్ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ రెడ్డిని సోమవారం ఎన్‌టీఆర్ మినీ స్టేడియంలో క్రీడా సంఘాలు, వ్యాయామ ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్రీదర్ రెడ్డి, పేటా అధ్యక్షుడు భుక్య రమేశ్, భోజన్న, స్కూల్ గేమ్ సెక్రెటరి రవీందర్ గౌడ్, రమణారావు, భూమన్న, శ్రీనివాస్, సుదీర్ సింగ్, దేవేందర్ తదితరులున్నారు.

ఏఈవోకు..

సోన్, ఆగస్టు 26 : నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామ క్లస్టర్ ఏఈవో తాటికొండ హర్షిత బదిలీపై వెళ్తున్న సందర్భంగా సోమవారం గ్రామస్తులు ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బొంపాల చిన్నయ్య, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు..

కుభీర్, ఆగస్టు 26 : కుభీర్‌కు చెందిన సామాజిక కార్యకర్త సాప పండరికి ఇటీవల 'నేషనల్ అచీవర్స్ అవార్డు' వరించింది. శిల్పకళాధామంలో కళాకారుడు పర్వత్‌వార్ సాయిశ్యాం, రైజ్ డైరెక్టర్ వడ్నం దత్తాత్రి, గంగాధర్, సచిన్, అనిల్, వివేక్, ముత్యం, గజ్జారాం తదితరులు శాలువాతో సత్కరించారు.

డీఎంకు..

నిర్మల్ అర్బన్, ఆగస్టు 26 : ఇటీవల హైదరాబాద్‌లో ప్రగతి చక్ర ఉత్తమ డీపోమేనేజర్ అవార్డు అందుకున్న నిర్మల్ డీఎం మేనేజర్ ప్రతిమా రెడ్డిని సోమ వారం డీపో కార్యాలయ అదికారులు, సిబ్బంది సన్మానించారు.

వ్యవసాయ అధికారులకు..

లక్ష్మణచాంద, ఆగస్టు 26 : ఇటీవల జరిగిన సాదారణ బదిలీలలో భాగంగా బదిలీ అయిన మండల వ్యసాయాధికారి ప్రవీణ్ కుమార్, వడ్యాల్ క్లస్టర్ పరిదిలో పనిచేసిన ఏఈవో సంతోష్‌లను మండలంలోని బాబాపూర్ గ్రామంలోని రైతులు నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రైతులు జీవన్‌రెడ్డి, రేణి మల్లేశ్, లక్పతిరెడ్డి, చిన్నారెడ్డి, హుస్సేన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్‌ను కలిసిన డీవైఎస్‌వో

నిర్మల్ అర్బన్, ఆగస్టు 26 : నిర్మల్ జిల్లా క్రీడల అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ సోమవారం నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌ను మున్సిపల్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ మెంబర్ శ్రీదర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

మహిళను కాపాడిన పోలీసులు

బాసర, ఆగస్టు 26 : బాసర గోదావరి వద్ద ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చిన మహిళను సోమవారం పోలీసులు కాపాడారు. వివరాల ప్రకారం... గోదావరి నది వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళను గమనించిన స్థానిక జాలర్లు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మహిళను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మహిళ భైంసా పట్టణానికి చెందిన సావిత్రిగా గుర్తించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మ హత్య చేసుకోవడానికి వచ్చినట్లు ఆమె తెలిపినట్లు తెలిపారు. ఆమెకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

ముథోల్, ఆగస్టు, 26 : నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎస్ఐ సాయికృష్ణ అన్నారు. సోమవారం ముథోల్‌లోని జలశంకర ఆలయ ప్రాంగణంలో శివునికి అత్యంత ప్రీతి అయినటువంటి రుద్రాక్ష మొక్కను నాటారు.

అథ్లెటిక్స్‌లో ఉత్తమ ప్రతిభ

రజక పతకంతో స్వాతి

ముథోల్, ఆగస్టు, 26 : ముథోల్ మండలం ఆష్టా గ్రామానికి చెందిన బాలయిగారి శేఖర్ సుగుణ దంపతుల కుమార్తె స్వాతి మెదక్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన పదవ తెలంగాణ స్టేట్ సీనియర్ అండర్ 23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. రమేశ్ కుమార్ బంగారు పథకం సాధించగా ఆష్టా గ్రామానికి చెందిన స్వాతి రజత పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నల్ల సుకన్య రమేష్, ఉప సర్పంచ్ సునీల్, సెక్రెటరీ గంగాధర్, కారోబారి బోజారెడ్డి, ప్రజా గాయకులు ఆష్ట దిగంబర్‌తో పాటు బొంత రవి, తెనుగు అశోక్ గ్రామస్తులు అభినందించారు.

శ్రావణ భజనకీర్తనలు

భీంపూర్, ఆగస్ట్ 26 : మండలంలోని అన్ని గ్రామాలలో శ్రావణమాస భజనకీర్తనలు కొనసాగుతున్నాయి . కరంజి(టి) రామాలయంలో రోజూ రాత్రి తెలుగు, మరాఠీ భజనలు చేస్తున్నారు. కాగా శ్రావణంలో చివరి సోమవారం సందర్భంగా ఆలయాలలో విశేష పూజలు చేశారు. ఇక పొలాల పండగ తరువాత బొడుగ రోజు దీక్షలు విరమిస్తారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

ఇచ్చోడ, ఆగస్టు 26 : మండలంలోని సిరిచెల్మ గ్రామంలో శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో పురన దేవస్థానమైన మల్లికార్జున ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

మదర్ థెరిసాకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కుంటాల, ఆగస్టు, 26 : కుంటాలలోని శాంతినికేతన్ విద్యానిలయంలో మదర్ థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రేమ, జాలి, దయ, కరుణ గుణాలను చిన్నప్పటి నుంచి ఆమె అవపోసన పట్టిందని ప్రిన్సిపల్ సంతోష్ అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ఆలయాల్లో ఎంపీ పూజలు

తాంసి, ఆగస్టు 26 : మండలంలోని పొన్నారి అభయ ఆంజనే య, సంకట మోచన హనుమాన్, మురళీకృష్ణ ఆలయాల్లో సోమవారం ఎంపీ గొడం నగేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు కేమ సదానందం, సతీష్ రెడ్డి, దేవేందర్, సభ్యులు పాల్గొన్నారు.

కౌఠ(బీ)లో కోర్వికృష్ణస్వామి ముదిరాజ్ జయంతి

బోథ్, ఆగస్టు 26 : మండలంలోని కౌఠ(బీ) గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం బహుజన సమాజ సంస్కర్త, హైదరాబాద్ నగర తొలి మేయర్ కోర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ 131వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు సున్నపు శ్రీనివాస్ మాట్లాడుతూ కోర్వి కృష్ణస్వామి ముదిరాజ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెట్టి రాజేశ్వర్, ఉపాధ్యక్షులు కొండెనా సాయన్న, ముఖ్య సలహాదారుడు లంకటి నరేష్ ముదిరాజ్, యూత్ లీడర్ కొర్రీ సంతోష్, మండల యూత్ అధ్యక్షులు మెండు శ్రీనివాస్ ఉన్నారు.

ఎమ్మార్పీస్ నాయకులను ఆదుకుంటా


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఆగస్టు, 26 : ఎమ్మార్పీఎస్ నాయకులకు అండదండగా ఉండి అన్ని రకాలుగా ఆదుకుంటానని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. సోమవారం అన్నబావు సాటే జయంతి, ఎమ్మార్పీఎస్ నాయకుల విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఉత్తం బాలేరావు, రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ ఎంపీపీ రజాక్, పండిత్ రావు, నంద కుమార్, గంగాధర్, నామత్కర్ గంగాధర్, సుధీర్, సాహెబ్ రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME
I, RAJANI NAJMA BANU (Old Name) W/o. SALIM KABEERUDDIN RAJANI R/o. H.No.4-3-18/45/2, Opp. B.Ramulu Complex, Gunj Road, Adilabad. Is hereby declare that Change my Name as "RAJANI NAJAMA BANU" (New Name) Holding Passport No. M6117801, Dt. 10-02-2015 to 09-02-2025, Issued at Hyderabad, Hence Declared.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677